# కథాపార్వతీపురం



సంకలనకర్తలు:

అట్టాడ అప్పల్నాయుడు

గంటేడ గౌరునాయుడు

# కథా పార్వతీపురం

## పార్వతీపురం ప్రాంత కథకుల కథలు

సంకలనం
**అట్టాడ అప్పలనాయుడు**
**గంటేడ గౌరునాయుడు**

**స్నేహ కళా సాహితి**
కురుపాం / పార్వతీపురం
2012

**KATHA PARVATIPURAM**
*A Collection of Short Stories*

Sankalana Kartalu
**Attada Appalanaidu**
**Ganteda Gowru Naidu**

First Edition:
**February 2012**

Cover Design:
**Ramana Jeevi**

Published by :
**Sneha Kala Sahithi**
Kurupam / Parvatipuram

*For Copies:*
**G. Gowru Naidu**
Janashakti Colony
Belagam, Parvathipuram
Vizianagaram - 535 501
Cell: 9441415182
langulya@gmail.com

**Palapitta Books**
# 16-11-20/6/1/1
403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
Cell: 9848787284
palapittabooks@gmail.com

*Printed at :*
**Charita Impressions**
Azamabad, Hyderabad.
Phone: 040-27678411

Price : ₹ 250

# ఇందులో...


| | | | |
|---|---|---|---|
| 1. | లలిత | కీ॥శే॥ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ | 15 |
| 2. | మర్డర్ | కీ॥శే॥ఎస్.వి.జోగారావు | 22 |
| 3. | రామలక్ష్మి | కీ॥శే॥ పంతుల విశ్వనాథరావు | 30 |
| 4. | అల్లిక | రాళ్ళపల్లి గౌరీపతి శాస్త్రి (లతిక) | 36 |
| 5. | ఊరు చేరని అప్పన్న | కీ॥శే॥ సముద్రాల సత్యన్నారాయణ | 40 |
| 6. | మట్టి | కీ॥శే॥ భూషణం | 47 |
| 7. | దాన్నేటనక | వి.వి.బి.రామారావు | 56 |
| 8. | కట్టడి | దాసరి రామచంద్రరావు | 64 |
| 9. | ఇరుపార్శ్వాలు | నేతింటి రమణమూర్తి | 78 |
| 10. | నగ్న సత్యం | ఆరవెల్లి ప్రభాకరరావు | 82 |
| 11. | గోగ్రహణం | వంగపండు ప్రసాదరావు | 86 |
| 12. | దేవుడి భూమి | తేజోమూర్తుల ప్రకాశరావు | 97 |
| 13. | భస్మ సింహాసనం | పి. కమల కుమారి | 104 |
| 14. | ఆడమనసు | బెహరా ఉమామహేశ్వరరావు | 116 |
| 15. | గోవు మాలచ్చిమికి... | పంతుల జోగారావు | 124 |
| 16. | పంపకం | పక్కి రవీంద్రనాథ్ | 135 |
| 17. | సావుబతుకు | దొడ్లంకి వెంకట్రావ్ (ఆప్త చైతన్య) | 137 |
| 18. | సెంటిమెంట్స్ | బి.వి.పట్నాయక్ | 148 |
| 19. | అంకురం | జి.ఎస్.చలం | 150 |
| 20. | మరో హరిశ్చంద్రుడు | నారంశెట్టి ఉమామహేశ్వరరావు | 160 |
| 21. | కొత్త దృశ్యం | పాలకొల్లు రామలింగస్వామి | 165 |
| 22. | బీదనోట్లు | జయంతి వెంకట రమణ | 174 |
| 23. | భూతాల స్వర్గం | చింతా అప్పలనాయుడు | 180 |
| 24. | గువ్వల జంట | తనికెళ్ళ కళ్యాణి | 194 |
| 25. | దండోరా! | ఊళ్ళ విశ్వనాథం | 201 |

| | | | |
|---|---|---|---|
| 26. | పందుగు కవురు | చందనపల్లి గోపాలరావు (గో.రా) | 207 |
| 27. | బ్రహ్మకపాలం | ఓలేటి శ్రీనివాసభాను | 213 |
| 28. | సర్కారోళ్లబండి | పి.వి.బి.శ్రీరామమూర్తి | 218 |
| 29. | ఎదిగొచ్చిన కొడుకు | బి.వి.ఎ. రామారావునాయుడు | 225 |
| 30. | సుజాత | వాడ్రేవు చినవీరభద్రుడు | 236 |
| 31. | మార్గదర్శకులు | అయ్యగారి శ్రీనివాసరావు | 252 |
| 32. | బరువు | వేదప్రభాస్ (జె.వి.బి. నాగేశ్వరరావు) | 260 |
| 33. | ఎరువు చింత | పల్ల రోహిణీకుమార్ | 270 |
| 34. | దేశం తూలుతోంది | డా॥ బి.యస్.ఎన్.మూర్తి | 276 |
| 35. | బాకుడుంబారి | మల్లిపురం జగదీశ్ | 285 |
| 36. | మేక | రౌతు సురేంద్రబాబు | 295 |
| 37. | ఖర్మభూమి | జి. రామకృష్ణ (శాంతి) | 303 |
| 38. | మట్టిమనుషులు | ఐ.ఎ. నరసింహం | 310 |
| 39. | తేడా | మంచిపల్లి శ్రీరాములు | 315 |
| 40. | వర్షం | బెలగాం. భీమేశ్వరరావు | 317 |
| 41. | కోత | దాసరి రాజేంద్రకుమార్ | 323 |
| 42. | తెంపు | సువర్ణముఖి | 328 |
| 43. | పాలు విరిగిపోయాయి! | గొల్లపూడి మారుతీరావు | 343 |
| 44. | ఎవర్నువు? | జియో లక్ష్మణ్ | 353 |
| 45. | కృతజ్ఞత | పోతుబరి వెంకటరమణ | 360 |
| 46. | ఏకాంతంతో చివరిదాకా | అరుణపప్పు | 363 |
| 47. | పట్టా మీది నాణెం | ఎ.ఎన్.జగన్నాథ శర్మ | 371 |
| 48. | ఊతకర్ర | కీ॥శే॥ ఓలేటి బుచ్చిబాబు | 379 |
| 49. | కనుమూత | గణేశ్‌పాత్రో | 393 |
| 50. | షా.....! | అట్టాడ అప్పలనాయుడు | 404 |
| 51. | మాయ | గంటేడ గౌరునాయుడు | 424 |
| 52. | అమ్మోయ్...నందు | బెలగాం గాయత్రి | 437 |


***



## కీ॥శే॥ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ

19 అక్టోబరు 1864లో విశాఖ జిల్లాలో జన్మించారు. న్యాయవాది, పండితులు, పత్రికా సంపాదకులు, విమర్శకులు, సజన ప్రమోదిని (1881) కల్పలత (1903) పత్రికలు నడిపారు. 1917లో 'నవలికలు' సంపుటం వెలువడింది. 'నాటక సర్వస్వం' రచించారు. 'మహోపాధ్యాయ' బిరుదు పొందిన వీరు చినమేరంగి సంస్థానంలో పనిచేశారు. వీరు 03.08.1933న స్వర్గస్తులైనారు.

# లలిత

లలిత ముద్దుగులుకు రాచకన్నెక. లోకమును జక్కఁగా నెఱఁగదు. విశాలములగు సోగకన్నులును జవితి చందురుని వంటి నెన్నుదురును ముత్తెముల వంటి పల్వరుసయు నప్పుడే కోసిన దంతపు ముక్కలవంటి చెక్కిళ్లును గల లలిత చక్కదనము కన్నుల పండువు గా నుండకమానదు. ఎన్నఁడును గలలోనయిన గంటెఱుఁగని సరిక్రొత్త కెమ్మోవి గల లలిత కేవల మప్సరస గాక పోయినను బాల్యము విడిచి జవ్వనము నివ్వటిల్లుచున్న సొగసు కత్తెయగు లేజవరాలు.

గోదావరీతీరమును నొక గ్రామమ నందొక చిన్నయింటిలో లలితయు నామె తండ్రియగు రామవర్మయు నివసించుచుండిరి. వారియిల్లు చిన్నదయినను మంచి పూల మొక్కలు, దియ్యమామిడి గున్నలు దేఁటనీటి నడబావియును గల తోఁటలో నూరివెలుపల నుండుట వలనఁ గఱవుదీరిన చల్లగాలి వారి సొమ్మయయుండెను.

రామవర్మ యేండ్లుగడపిన వృద్ధు: లోకములో నాగరికుల మనకొనువారి వెఱ్ఱి వెఱ్ఱి పోకిళ్లనుజూచి యసహ్యపడు స్వభావముగలవాఁడు.

లలితకుఁ జిన్ననాడే తల్లి చనిపోయినందునఁదండ్రియే పెంచి పెద్దదానిని జేసెను. తన తల్లిని దానెఱుఁగకపోయినను దల్లియొక్క చిత్తరువొకటి గదిలో గోడను దగల్చి

ప్రతిదినమును దనతండ్రి దానిని జూచి కన్నులనీరు నించుకొనుటను జూచుటకు లలిత యలవాటుపడినది. లలితకుఁ దనతల్లి రూపము కలలో వార్తయే యైయుండినను రామవర్మకు మాత్రము భార్య జీవించియేయున్నదనియును గనుపఁబుపక యెచ్చటనో దైవము దాచియుంచినాఁడనియును భ్రాంతిగలదు. చిత్తరువు సరియైన పోలికగా వ్రాయఁ బడినదని మనము నమ్మిన యెడల లలితకు ముప్పదేండ్ల యీడు వచ్చుసరికి లలిత యొక్క చిత్తరువే యదియని మనమనుకొనకమానము. అయిదవయదవయేఁట నక్షరాభ్యాసము చేసి రామవర్మ చక్కగాఁ జదువు నేర్పుటవలనఁ బదియాఱేడుల యీడుగల లలిత మంచి చదువరియయినది.

ఆయూరిలో గొప్పధనవంతుఁడొకఁడు కాలవశమునఁ బేదవడి మేడలు మిద్దెలు గల తన యుద్యానవనమును బాలాంబయను నొక ధనువంతురాలికమ్మివేసెను. కొన్ని కారణాలచేతఁ బెండ్లిమానుకొని యున్న బాలాంబ యాయుద్యానవనమును దానిలోని మేడలును మిద్దెలును విశేషద్రవ్యమిచ్చి బాగుచేయించి యొక రాచనగరును గట్టించి దానిలోఁ గాపురముండుటకు వచ్చెను.

ముప్పదేండ్ల యీడుగల బాలాంబ మంచిప్రౌఢాంగన, కొందఱిదృష్టి కామె గొప్ప సౌందర్యవతియే. పురుషుల హృదయముల నాకర్షించు సౌందర్యమును నేర్పరితనమును తనకుఁగలవన్న నిండును మొండుగాఁ గలిగియుండెను. తెలివి తేఁటలుగల పురుషుల యందును–స్త్రీలయందును–బాలాంబ మిక్కిలి యాదరణ బుద్ధిగలిగి కడునేర్పరియై ప్రవర్తించు చుండెను. నిజముగా బాలాంబ యందమును, నేర్పును, బ్రోడతనమునుగల కాంతయే యనుటకు సందేహము లేదు. ఆమె యెన్నటికిని బెండ్లియాడనని చెప్పినను సంపూర్ణ యౌవనముగల పురుషులతో సదా సరసల్లాపము లాడుచుఁ బ్రొద్దులు పుచ్చుచుండుట యందామె కెంతో ముచ్చట.

బాలాంబ నగరునకుఁ గాపురము వచ్చినతోడనే రామవర్మయు లలితయునామె దర్శనము చేసిరి. బాలాంబయు లలితయు నొకరినొకరు చూచికొన్నవేళ యెట్టిదో కాని వారిద్దఱికిని బరస్పరమును బరమాను రాగము గుదిరినది. లలితయొక్క యెలజవ్వనమును జూచి బాలాంబ తానొకప్పుడాయీడున నట్టేయుంటినని తలచుటచేత, లలితయందామె కతిప్రేమ గలిగినది. లలిత లోకమునెఱుఁగని ముద్దరాలయినను మనోధైర్యముగల మధురాకృతి యగుటవలన నానాఁటికి బాలాంబమనను లలితయందు మఱింత లగ్నమయినది.

లలిత ప్రతిదినమును బాలాంబతోఁ గలసిమెలసి యెంతోసేపు ముచ్చటలా డుచుఁ దనయింటికివచ్చి తనతండ్రి సంరక్షణమున కేమియులోపము రాకుండనడచుచు

దినములు గడుపుచుండెను.

బాలాంబ దేశదేశములనుండి తెప్పించిన వివిధవస్తువులతోఁ దన నగరు నింపి తన యుద్యానవనములో ననేక జాతుల ఫలవృక్షములును బువ్వుల మొక్కలును నాటించుటచేత బాలాంబ మందరిము స్వర్గమనియును బ్రమదవనము, నందన వనమనియును లలిత దలంచుచుండెను. బాలాంబ తన కామోదము గలిగించు వస్తుసముద యమునే నగరునందేమూలఁజూచినను నింపియుంచుట చేతఁ గేవలమిది యాడుదాని యిల్లేయని నగరు చెప్పక చెప్పచుండెను. బాలాంబ తన వైభవమును బంధువులకును మిత్రులకును జూపించి నెంచి దేశదేశములనుండి వారిని రప్పించు చుంటచేత నగరు రేయుంబగలు స్త్రీ పురుషులతోఁ గ్రిక్కిరిసి యుండెను. నగరుఁ జూడవచ్చిన వారిలో నిండు జవ్వనముగల సొగసుకత్తెలను నెలంతలును, యౌవనవంతులై సొగసరులును పురుషులును బలువురు గుమిగూడి యెల్లప్పడు బాలాంబచెంతజేరి యుండిరి. అందఱికన్ని రూపులై బాలాంబ వారిని సదా సంతోషపెట్టుచుండెను.

బాలాంబయు బంధుమిత్ర వర్గమును సరససల్లాపము లాడుకొనుచుఁ బ్రొద్దులు పుచ్చుటను లలిత గన్నులారఁ జూచుచుండియును దాని యర్థము నేమియు గ్రహింపఁ జాలక యుండెను. నగరులోనికి వచ్చుచుఁబోవుచునుండు స్త్రీ పురుషులందఱును సరిపెట్టుకొని యానందించుచు కాలము గడుపుచున్నారనియు, జవ్వనులందఱును దమతల భర్తలమీఁదఁ బ్రభుత్వమును జూపుచు నేలుకొనుచున్నారనియును మాత్రము లలిత తెలిసికొనఁజాలకుండెను. వివిధ రూపములలో గట్టెదుటఁ గనుపించుచున్న లోకమునందు లలిత కాసక్తి గాని యసూయగాని యసహ్యతగాని జనింపలేదు. కాని యిదంతయు నెఱుంగి తెలిసికొన వలయునను తలంపుమాత్ర ముదయించెను. మన్మథవ్యాపారమును నక్షరాభ్యాసమే లేని వారి మనసిట్లే యుండునుగాదా!

ఒకనాడు, “అల్లుడా! చంద్రవర్మా! వసంతకాలము సమీపించుచున్నది. నీవు వచ్చి మన నగరునఁ గొన్నాళ్లుండి పొమ్ము. రాచకార్యములనెన్నటికిని దుదియుండదు. ఎట్లో తీరుబడి చేసికొనవలయును. నీవు వచ్చిచూచి సంతసింతువని కన్యారూపమును దాల్చియున్నపెరుగును, బాలును, వెన్నయు, జున్నును, మీఁగడయుఁ,జక్కెరయుఁ దేనెయును సమకూర్చి యున్నదానను! గాని యాకలకిపయి నీతలఁపున వలపెన్నఁ డయినఁ బొడమనిచ్చిన నొట్టుసుమీ! ఆనెలఁత పిన్నవయసు వన్నెలాడి: కడుముద్దరాలు: నాగరికురాలు గాకున్నను బదిదినములా ముద్దుగుమ్మతోఁ గలసిమెలసి చెలిమి చేసితివేని--, దానిమీఁద నాకుఁగడుప్రేమ” అని బాలాంబ తనమేనల్లుఁడు చంద్రవర్మ

'పేరవ్రాసిన జాబందcగానే జయపురమునుండి చంద్రవర్మ "అత్తయ్యా! నీ జాబందినది: వచ్చెదను: నీ ముద్దుగమ్మపయిని వలపుc బొడమనీయనులే" యని మాఱువ్రాసి బయలువెడలి కొన్నాళ్లకు మేనత్త నగరుcజేరెను.

చంద్రవర్మ ధనమును యౌవనమును సౌందర్యమునుగల నేర్పరియగు నాగరికుడు. మనసునం దేదో కోరికగలిగి కొన్నాళ్లు నిరీక్షించి యది యీడేరక పెండ్లిండ్లు చేసికొన్న జవరాండ్రు మాత్రము చంద్రవర్మను గడుcగఠినుcడనియే యెంచుకొను చుండిరి. చంద్రవర్మ యిరువదేండ్ల యీడుగలవాడు.

చంద్రవర్మ నగరునకు వచ్చిన మరునాటి ప్రాత:కాలమును లలిత తనయింటి పువ్వcదోట వెడలి దూర్వాంకురముల రేకుమీcద ముత్యములు దాపినట్లున్న మంచు చినుకులలోc బ్రసరించు సూర్యకిరణములచేత మనోహరమగు పచ్చిక బయలున నడచి బాలాంబ నగరుకుc బోవుచుండcగా జటాలునc జంద్రవర్మకుc గంటcబడెను.

చంద్రవర్మ లలితను గొంతసేపు ఱెప్పవేయక చూచి కన్నులున్నందుకుc జూడc దగిన వస్తువిదియేయని తలంచెను. గోరంటినc బాలుగారు నిప్పుమొగ్గల రంగుగల తళుకcజెక్కిళ్లను జేయిసోకిన జిలజిల నమృతము చిలుకు లేcజందురునివంటి నెన్నొసలును, నొక్కినcదేనె లొలుకు దొండపండు వంటి మోవియు, సోగలై విశాలమగు నేత్రలములను నెన్నుదుట నింపులు గురియు ముంగురులును గల లలితను గన్నులారc జూచి యిది మేను దాల్చిన సౌందర్యలక్ష్మియని నిశ్చయించుకొనెను. బెరుకెఱుcగనియెలc బ్రాయవు మిటారియగు లలిత యీతీరునc జంద్రవర్మకుc గనుల పండువుసేయcగా నిది ముద్దరాలా? నాగరికు రాలుగాదా? ఈ ముద్దగమ్మపయి నాతలcపున వలపు గలుగ నీయరాదా? అని వితర్కించి యేమిలాభము? నాకీబాలికతోc బనియేమి? నాయోగ్యత నేనెఱుcగనా? సరిక్రొత్త జవ్వనముగల ముద్దరాలి నేల వంచన సేయవలె? అని కొంత సేపాలోచించి దీనిని బోనీయరాదు; కానీ చూతము; మెల మెల్లనc జెలిమిచేసి చనవరినయ్యెదను. ఇదివఱకీ ముద్దగమ్మ వలపను మాటను గలలోనయిన నెఱుcగదని దీని చూపుల వలననె తెలియుచున్నది గావున, దీనికనురాగ విద్యకోనమాలు నేర్పి కడువేగముగాc బుస్తకమును బట్టించి చలచల్లన జారెదనే; పిమ్మట నిమ్మందయాన తగిన వరుని బెండ్లియాడి సుఖపడును. అని తలcచి యది మొదలుకొని లలితతోc జెలిమి నెరపcదొడcగెను.

లలితయుc జంద్రవర్మ యెడలcజెలిమి సూపుచు నొక్కక వేళ నాతనిమాటలో బయల్పడు కామవికారముల కించుకేనియుc దనమనసును లోcబఱుపక నిశ్చలముగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1470](http://kinige.com/kbook.php?id=1470)**

* * *